News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :232 | ఖమ్మం | గురువారం అక్టోబర్ 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత
- రెండు నెలలు ఆగి ఎన్నికలు పెడితే వచ్చే నష్టమేంటని ప్రశ్న
- కోర్టులను ఈటల తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే తమ పోరాటమని ఆమె స్పష్టం చేశారు.బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందే వరకు కేవలం రెండు నెలలు ఆగి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు జీవో ఇచ్చి, మరోవైపు తమ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించారని, ఈ విషయం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాం శమైందని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామాల్లో లేని సామాజికవర్గాలకు కూడా రిజర్వేషన్లు కేటాయించడం

వివరాలు 2లో..



## బీజేపీ, కాంగ్రెస్‌లలో
# లోకల్ హీట్
### జెడ్పీటీసీ స్థానాలపై మొదలైన కసరత్తు

- 6న పీసీసీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం
- ఒక్కో మండలానికి ముగ్గురుచొప్పున ఎంపిక
- ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత డీసీసీలకే!
- కరీంనగర్ లో బీజేపీ స్టేట్ చీఫ్ ప్రెస్ మీట్
- ముందుగా జెడ్పీటీసీ అభ్యర్థును ఎంపిక చేస్తామని ప్రకటన
- అన్ని స్థానాలకూ పోటీ చేస్తామని వెల్లడి

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీల్లో స్థానిక ఎన్నికల హీట్ మొదలైంది. జెడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై రెండు ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. కాంగ్రెస్ ఇందుకోసం ఈ నెల 6న రాష్ట్ర రాజధానిలో సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ రోజు ఒక్కో మండలానికి ముగ్గురు చొప్పున జెడ్పీటీసీ అభ్యర్థులను స్క్రీనింగ్ చేయనుంది. ఇదే క్రమంలో ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికను జిల్లా నాయకత్వానికే అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఇదే అంశంపై ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు




తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని..చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి జరుపుకుంటాం అని గుర్తు చేశారు.శమీ పూజ చేయడం, అలాయ్ బలాయ్, పాలపిట్ట దర్శనం తెలంగాణకు ప్రత్యేకం అన్నారు. రాష్ట్రం అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలి అని..ప్రజలందరూ సుఖ సంతోషాలతో దసరా పండగను జరుపుకోవాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత



హైదరాబాద్: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం రాత్రి (అక్టోబర్ 1, 2025) ఏఐజీ ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దామోదర్ రెడ్డికి ఏఐజీలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆయన బుధవారం రాత్రి చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అక్టోబర్ 4, 2025న సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఖమ్మం జిల్లా లింగాలలో 1952 సెప్టెంబర్ 14న రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మొత్తం ఆరు సార్లు


వివరాలు 2లో..




## సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు. దసరా పండుగ సందర్బంగా గురువారం పత్రికకు సెలవు. శుక్రవారం పునః ప్రారంభం.

## పదవీ బాధ్యతలు చేపట్టిన తెలంగాణ నూతన డీజీపీ



- తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి
- రాష్ట్రానికి ఆరవ డీజీపీగా నియామకం
- ఉమ్మడి ఏపీలో పలు బాధ్యతలు నిర్వహించిన శివధర్ రెడ్డి

వివరాలు 2లో..

## 41 మంది మృతి టివీకే చీఫ్ విజయ్ సంచలన నిర్ణయం



చెన్నయ్: ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టివీకే) అధ్యక్షుడు విజయ్, తమిళనాడు లోని కరూర్ లో నిర్వహించిన ర్యాలీలో భారీ తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ తొక్కిసలాటలో మొత్తం 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు.

వివరాలు 2లో..




### మీరు మాపై ఫోకస్ చేస్తే..
## మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది
### పోలీసులకు 'ఐబొమ్మ' వార్నింగ్


- టాలీవుడ్‌ను ముంచేస్తున్న పైరసీ
- ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామన్న సీవీ ఆనంద్
- పోలీసుల హెచ్చరికలపై స్పందించిన ఐబొమ్మ

:తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టాన్ని కలిగిస్తున్న పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. ఇప్పటివరకు సినీ నిర్మాతలను, హీరోలను బెదిరిస్తూ వచ్చిన ఈ సైట్ నిర్వాహకులు, ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ పోలీసులకే సవాల్ విసిరారు. తమపై దృష్టి సారిస్తే తాము కూడా పోలీసులపై దృష్టి పెట్టాల్సి వస్తుందంటూ బహిరం

వివరాలు 2లో..

# ఆదుకునే అపరాజిత

### నేడు విజయదశమి



ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు శరన్నవరాత్రులు గడచిన మరునాడు జరిగే పర్వదినమే విజయదశమి. భారతీయ సనాతన ధర్మానికి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వికసనానికి దసరా గొప్ప ఆసరా. రాక్షస సంహారం చేసి జగతిని కాపాడిన జగన్మాత మాహాత్మ్యానికి సంకేతం ఈ విజయదశమి. దసరానాడు దుర్గ, సరస్వతి, లక్ష్మి అవతారాల్లో కనిపించే ఆదిపరాశక్తిని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. శక్తిని, సిరిసంపదలను ప్రసాదించేది లక్ష్మియే. దశేంద్రియాలను స్వాధీనంలో ఉంచుకునే సత్సంకల్పంతో ఈ పండుగ జరుపుకొంటారు. దసరా రోజునే రావణవధ జరిగిందంటారు. అందుకే విజయదశమి

వివరాలు 2లో..



### తీరం వైపు దూసుకొస్తున్న
## వాయుగుండం..
### ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- ఉదయానికి వాయుగుండంగా బలపడే అవకాశం
- 3న ఉత్తర కోస్తా - దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే ఛాన్స్
- కోస్తాంధ్ర, తెలంగాణకు నేడు ఎల్లో అలర్ట్ జారీ
- గురు, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం
- తీరం వెంబడి మూడు రోజుల పాటు బలమైన ఈదురు గాలులు

వివరాలు 2లో..

## దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా రోష్ని నాడార్

### టాప్-3లోకి తొలి మహిళ.. భారత కుబేరుల జాబితాలో రోష్ని నాడార్ సంచలనం!



- హురున్ ఇండియా 2025 సంపన్నుల జాబితా విడుదల
- దేశంలో అత్యంత ధనిక మహిళగా హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్
- టాప్-3లో చోటు దక్కించుకున్న తొలి మహిళగా చారిత్రక రికార్డ్
- మొదటి స్థానంలో ముకేశ్ అంబానీ, రెండో స్థానంలో గౌతమ్ అదానీ
- మొత్తం 100 మంది మహిళా సంపన్నులకు లిస్ట్‌లో చోటు

భారతీయ వ్యాపార రంగంలో ఓ కొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రా మూడో స్థానంలో నిలిచి సంచలనం సృష్టించారు. ఎం3ఎం హురున్

వివరాలు 2లో..

# తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం..

తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేడు కోస్తాంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వేగంగా బలపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపు తెల్లవారుజాము నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత కూడా ఇదే దిశలో ప్రయాణించి, 3వ తేదీన దక్షిణ ఒడిశా – ఉత్తర కోస్తాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు చెబుతున్నారు.ఈ వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం

ఉందని అధికారులు వివరించారు. దీనికి తోడు రాగల మూడు రోజుల పాటు తీరం వెంబడి గంటకు 30 కిలోమీటర్లకు పైగా వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

గంగా హెచ్చరించడం సంచలనం సృష్టిస్తోంది.ఇటీవల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ , ఐబొమ్మ సహా 65 పైరసీ వెబ్‌సైట్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి ఒక పైరసీ ముఠాను ఛేదించి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, ఐబొమ్మ వంటి సైట్లను ఎంతటి సాంకేతికత వాడినా వదిలిపెట్టేది లేదని, అంతర్జాతీయ సంస్థల సహకారంతో వారిని పట్టుకుంటామని గట్టి హెచ్చరికలు జారీ చేశారు.సీపీ చేసిన ఈ హెచ్చరికలపై ఐబొమ్మ నిర్వాహకులు స్పందిస్తూ ఒక లేఖ విడుదల చేశారు. "మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది" అంటూ పోలీసులకే ఎదురు వార్నింగ్ ఇచ్చారు.పైరసీ కారణంగా కేవలం 2024లోనే తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు ?3,700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్లలో రహస్యంగా చిత్రీకరించడం, డిజిటల్ సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డీ ప్రింట్లను దొంగిలించడం వంటి పద్ధతుల్లో ఈ ముఠాలు పనిచేస్తున్నాయని వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా వీరికి కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని, ఈ లావాదేవీలన్నీ క్రిప్టోకరెన్సీ రూపంలో జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. నిర్మాతలను బెదిరించిన పైరసీ సైట్లు ఇప్పుడు ఏకంగా పోలీసులకే సవాల్ విసురుతున్న నేపథ్యంలో, ఈ వ్యవహారాన్ని హైదరాబాద్ పోలీసులు ఎంత సీరియస్‌గా తీసుకుని ముందుకు వెళ్తారో వేచి చూడాలి.

# గూగుల్ డేటా సెంటర్ రాకుండా వైసీపీ కేసులు, చంద్రబాబు సీరియస్..!

మొదటి పేజీ తరువాయి

స్థానిక రైతుల అభిప్రాయాల్ని కూడా సీఎంకు వివరించారు. అదే సమయంలో వైసీపీ పెద్దల తరఫున విశాఖలో ఓ బినామీ ఈ డేటా సెంటర్ ను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా రైతుల పేర్లతో వారికి తెలియకుండా కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తున్నారని, ఇందులో చనిపోయిన రైతులు కూడా ఉన్నారని టీడీపీ నేతలు చంద్రబాబుకు తెలిపారు. దీని పై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇలా రైతుల పేరుతో తప్పుడు కేసులు దాఖలు చేస్తున్న వైసీపీ నేతల పై కఠిన చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని త్వరగా పరిష్కరించాలని కూడా ఆదేశించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం విశాఖలో జరుగుతున్న భూసేకరణ పై స్పందిస్తూ ఓసారి పరిహారం ప్రకటించాక దాన్ని పెంచిన సందర్భాలు ఎక్కడా లేవని చంద్రబాబు తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ కోసమే తాము ఈ నిర్ణయం ప్రత్యేకంగా తీసుకున్నట్లు నేతలకు చెప్పారు. కాబట్టి భూసేకరణను త్వరగా పూర్తి చేసి డేటా సెంటర్ పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు.

# ఆదుకునే అపరాజిత

మొదటి పేజీ తరువాయి

నాడు దశకంఠుణ్ని దహనం చేస్తారు. రుతువుల సంధికాలంలో వ్యాపించే వ్యాధులను దూరంచేసి, సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ప్రకృతిశక్తిని ప్రార్థిస్తారు.

ప్రాచీనకాలంలో అగ్నిపూజ చేస్తూ... అశ్వాలు, గజాలు మొదలైన వాటినీ పూజించేవారని కాళిదాసు రఘువంశంలో ఉట్టంకించాడు. శ్రౌతాగ్నికోసం జమ్మిని, రావిని సేకరించేవారట. అజ్ఞాతవాసం అనంతరం శమీ(జమ్మి) వృక్షం మీద దాచిన ఆయుధాలను అర్జునుడు విజయదశమి నాడే తీసుకుని, ఉత్తర గోగ్రహణంలో గెలిచాడని ప్రతీతి. ఈ రోజున కర్షకులు, కార్మికులు, చేతివృత్తులవారు, ఉద్యోగులు తమ పనిముట్లను, వాహనాలను పూజిస్తారు. మనిషిలోని రాక్షస గుణాలను నిర్మూలించేందుకు సంకేతంగా ఆయుధపూజ చేస్తారు. 'శమీ శమయితే పాపం, శమీ శత్రు వినాశనం'... అన్న శ్లోకం చదివి శమీవృక్షాన్ని అర్చించి, దాని ఆకును 'బంగారం' అంటూ పిలుస్తూ పలువురికి పంచిపెడతారు. పెద్దలకిచ్చి నమస్కరిస్తారు. ఇవాళ పాలపిట్టను దర్శించడం శుభప్రదంగా భావిస్తారు. ఈ పర్వదినం నాడే చాలామంది శు భకార్యాలకు శ్రీకారం చుడతారు. పూర్వం చక్రవర్తులు దసరా రోజే తమ విజయ యాత్రను ప్రారంభించేవారు.దశ అంటే పది. హరా అంటే హరించేది. అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలను అదుపులో పెట్టుకుని, సద్వినియోగపరచి, జీవితాన్ని సార్థకం చేసుకొమ్మన్న సందేశం 'దశహరా' పర్వదినం ద్వారా ఆ జగన్మాత లోకానికి అందిస్తోంది. ఈ పండుగ వేళ అమ్మవారిని 'అపరాజిత' పేరుతో అర్చిస్తారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసే ఆ తల్లిని ఎవరూ ఓడించలేరని నమ్మకం. మహిషుడు మొదలైన అసురులనెందరినో మట్టుబెట్టి మునులను, నరులను కాపాడింది ఆ మహామాత. మహారాష్ట్ర, పశ్చిమ్ బెంగాల్, గుజరాత్, కర్ణాటక(మైసూర్) తదితర రాష్ట్రాల్లో దసరా పండుగ సంబరాలను వైభవోపేతంగా నిర్వహిస్తారు.దసరా సరదాల కోసమే కాదు– శక్తిసాధన, ఆధ్యాత్మిక బోధన కోసం కూడా. ముగురమ్మల మూలపుటమ్మను కొలిచి, ముక్తిమార్గం తెలుసుకునేందుకు అవకాశం కలిగించే అపురూపమైన పండుగ. అలయ్–బలయ్ పేరుతో ఆప్తులు, బంధుమిత్రులు, వివిధ వర్ణాల, వర్గాల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించే మహాపర్వదినం.

# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

- మొదటి పేజి తరువాయి

గందరగోళానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను బయటపెడితే రిజర్వేషన్ల కేటాయింపులో స్పష్టత వస్తుందని కవిత సూచించారు.ఇదే సమయంలో, స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపైనా కవిత తీవ్రంగా స్పందించారు. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించేలా ఈటల మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలు సొంతమా లేక పార్టీవి చెప్పించారా అని నిలదీశారు. ఈ వ్యాఖ్యల పట్ల ఈటల రాజేందర్ బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి గెజిట్ విడుదల చేసిందని ఆరోపించారు. అయితే, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో సీఎం పాల్గొనడాన్ని ఆమె స్వాగతించా రు. ఈ సందర్భంగా, తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేయడం గమనార్హం.

# పదవీ బాధ్యతలు చేపట్టిన తెలంగాణ నూతన డీజీపీ

:తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రానికి ఆరవ డీజీపీగా నియమితులైన ఆయన, బుధవారం ఉదయం లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పండితుల నుంచి ఆశీర్వచనం తీసుకున్నారు.1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్ రెడ్డి, తొలుత ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో పనిచేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన తెలంగాణ క్యాడర్‌కు మారారు. ఐపీఎస్ అధికారిగా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1996 నుంచి 2000 మధ్యకాలంలో విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లి సబ్ డివిజన్లలో ఏఎస్పీగా సేవలందించారు.ఆ తర్వాత, గ్రేహౌండ్స్‌లో అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో కూడా ఆయన విధులు నిర్వహించారు. ముఖ్యంగా ఉగ్రవాద కదలికలను గుర్తించడంలో, వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడంలో శివధర్ రెడ్డి కీలక పాత్ర పోషించి మంచి గుర్తింపు పొందారు.

# బీజేపీ, కాంగ్రెస్ లలో 'లోకల్' హీట్.. జెడ్పీటీసీ స్థానాలపై మొదలైన కసరత్తు

- మొదటి పేజి తరువాయి

మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. పార్టీకి విధేయంగా ఉండటంతో పాటు గెలిచే అవకాశం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యతను జిల్లా కాంగ్రెస్ కమిటీలకే అప్పగించాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ రిలీజైనప్పటికీ అంశం ఇంకా హైకోర్టు పరిధిలో ఉన్నందున ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. బీజేపీ సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించింది. జెడ్పీటీసీ స్థానాలకు మొదటగా అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయించింది. ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉన్నచోట ముందుగా బీఫారాలు ఇవ్వాలని ఆ పార్టీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు ఆదేశించారు. వార్డు మెంబర్ నుంచి జెడ్పీటీసీ వరకు అన్ని స్థానాలకూ అభ్యర్థులను బరిలోకి దింపుతామని వివరించారు.

# 41 మంది మృతి టీవీకే చీఫ్ విజయ్ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో టీవీకే చీఫ్ విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు వారాల పాటు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు వాయిదా వేసుకున్నారు. అటు వచ్చేవారం పోలీసుల అనుమతితో ఆయన బాధితులను పరామర్శిస్తారని టీవీకే పార్టీ స్పష్టం చేసింది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. అయితే సెప్టెంబర్ 28 న సాయంత్రం కరూర్ లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. కరూర్ కార్నర్ మీటింగ్ కు పోలీసులు 10 వేల మందికే అనుమతి ఇచ్చారు. కానీ అక్కడికి 2 లక్షల మందికి పైగా టీవీకే కార్యకర్తలు, విజయ్ ఫ్యాన్స్ వచ్చారు. అంతమందికి సరిపడా స్థలం లేక తొక్కిసలాట జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు నిర్ధారించారు. ఈ క్రమంలో టీవీకే చీఫ్ విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతా నుంచి పోస్టు చేశారు. తొక్కిసలాట ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధ, దుఃఖం నెలకొన్న నేపథ్యంలో వచ్చే రెండు వారాల పాటు బహిరంగ సభ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నాం. పర్యటనలకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తాం అని టీవీకే పార్టీ పేర్కొంది. మరోవైపు ఈ తొక్కిసలాట ఘటన పై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. కరూర్ జిల్లాకు చెందిన పలువురు నేతలను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఇదే విషయం పై విజయ్ స్పందిస్తూ సీఎం స్టాలిన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కావాలంటే నన్ను ఏమైనా చేసుకోండి కానీ కార్యకర్తల జోలికి మాత్రం వెళ్లొద్దని స్పష్టం చేశారు. ఇక కరూర్ తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున సాయం చేస్తామని సీఎం స్టాలిన్

ఇటీవల వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 1 లక్ష పరిహారం అందించనున్నట్లు తెలిపారు. అటు టీవీకే అధ్యక్షుడు విజయ్ కూడా సాయం ప్రకటించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ. 20 లక్షలు అందిస్తామని స్పష్టం చేశారు. నా గుండె బద్దలైంది.. దుఃఖంతో నేను విలవిలలాడుతున్నాను. కరూర్ లో ప్రాణాలు కోల్పోయిన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయాలైన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా రోష్ని నాడార్

మొదటి పేజీ తరువాయి

ఇండియా రిచ్-2025 జాబితాలో ఈ ఘనత సాధించడం ద్వారా, టాప్-3లోకి అడుగుపెట్టిన తొలి మహిళగా ఆమె రికార్డు సృష్టించారు. దేశంలో అత్యంత సంపన్న మహిళగా కూడా ఆమె తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

బుధవారం విడుదలైన ఈ జాబితా ప్రకారం, రోష్ని నాడార్, ఆమె కుటుంబం సంపద విలువ రూ. 2.84 లక్షల కోట్లుగా ఉంది. కేవలం 44 ఏళ్ల వయసులోనే ఈ ఘనత సాధించిన ఆమె, టాప్-10లో ఉన్న అత్యంత పిన్న వయస్కురాలిగానూ నిలిచారు. వ్యాపార దక్షతతో హెచ్‌సీఎల్ సంస్థను అంతర్జాతీయంగా విస్తరింపజేయడమే కాకుండా, శివ్ నాడార్ ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక సేవా కార్యక్రమాలలోనూ ఆమె చురుగ్గా పాల్గొంటున్నారు.

**టాప్‌లో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ**

ఎప్పటిలాగే, ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మొదటి స్థానంలో కొనసాగుతున్నారు. ఆయన సంపద 6 శాతం మేర తగ్గినా, రూ. 9.55 లక్షల కోట్లతో అగ్రస్థానంలో నిలిచారు. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన కుటుంబం రూ. 8.15 లక్షల కోట్ల సంపదతో రెండో స్థానంలో ఉన్నారు.

**మొత్తం 100 మంది మహిళా సంపన్నులకు జాబితాలో చోటు**

ఈ ఏడాది జాబితాలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది. మొత్తం 100 మంది మహిళా సంపన్నులకు ఇందులో చోటు దక్కగా, నైకా వ్యవస్థాపకురాలు ఫల్గుణి నాయర్, బయోకాన్ అధినేత్రి కిరణ్ మజుందార్ షా వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. ఇది దేశంలో సంపద సృష్టిలో మహిళల కీలక పాత్రను స్పష్టం చేస్తోందని హురున్ నివేదిక పేర్కొంది.

**జాబితాలో చోటు దక్కించుకున్న 31 ఏళ్ల యువ పారిశ్రామికవేత్త**

మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, చెన్నైకి చెందిన పెర్‌ప్లెక్సిటీ (%ూవతీజూశ్రీవఞఱ్‌వ%) వ్యవస్థాపకుడు అరవింద్ శ్రీనివాస్

(31) ఈ జాబితాలో చోటు దక్కించుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచారు. ఆయన సంపద విలువ రూ. 21,190 కోట్లుగా ఉంది. దేశంలో రూ. 1000 కోట్లకు పైగా సంపద కలిగిన వారి సంఖ్య 1,687కి చేరినట్లు ఈ నివేదిక వెల్లడించింది.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఓసారి మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఏపీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఐటీ శాఖ మంత్రిగా దామోదర్ రెడ్డి సేవలందించారు.

తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల నుంచి దామోదర్ రెడ్డి.. శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో సూర్యాపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. వైఎస్?ఆర్?తో మంచి సంబంధాలను ఆయన కొనసాగించారు. స్వరాష్ట్ర సాధనకై ప్రత్యేక తెలంగాణ గళం బలంగా వినిపించిన కాంగ్రెస్ నేతల్లో రాంరెడ్డి దామోదర్ రెడ్డి కూడా ఒకరు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇక లేరనే వార్త ఆయన అనుచరులను కలచివేసింది.

# ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే

మొదటి పేజీ తరువాయి

పెట్టారు. ఇలాంటి వాటికి భయపడతామని అనుకుంటే అది వారి భ్రమే అవుతుంది. ఇవన్నీ ఒక్కరోజులోనే వీగిపోయే కేసులు" అని ఆయన కొట్టిపారేశారు.రెండున్నర నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, అక్కడ తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని మిథున్ రెడ్డి తెలిపారు. అయితే, తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు, తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. "మా అధినేత జగన్ మా వెంటే ఉన్నారు. మా కుటుంబానికి ఎవరికీ ఇవ్వని గుర్తింపు ఇచ్చారు. ఆయన కోసం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని ఇబ్బందులైనా భరిస్తాం" అని ఆయన అన్నారు. కోర్టు ఆంక్షల కారణంగా కేసు గురించి ఎక్కువగా మాట్లాడలేనని, ఎన్ని కష్టాలు పెట్టినా అధైర్యపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





( సి కే న్యూస్) చేగుంట /అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ గాజుల రమేష్ తండ్రి అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మండల ఫిషర్ మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, సీనియర్ నాయకులు ఎల్లన్న సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బాల్ నర్సింలు, జంగి బిక్షపతి, సిద్ధిని రాజమల్లు, నగరం బాల్ నర్సాగౌడ్ ,రాజు,నగరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిం బి బి వై యూత్ సభ్యులకు 10 వేల రూపాయలు విరాళం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూర్ గ్రామంలో టీం బి బి వై యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత పూజలో.. యాదవ సంఘం అధ్యక్షుడు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షుడు మాజీ గుట్ట డైరెక్టర్ కసిరాబోయిన లింగయ్య యాదవ్ అలాగే తన కుమారుడుమనీ నందన్ యాదవ్ . పాల్గొని ?10,000ల రూపాయలు యూత్ సభ్యులకు అందజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో భాగంగా. మాజీ సర్పంచ్ పోలేపాక చేమ్మయ్య. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిర బోయిన నరసింహ.తదితులు పాల్గొన్నారు.. వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము.

## స్థానిక ఎన్నికల్లో గెలిచి బిజెపి సత్తా చాటుదాం.

మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు ఒకటి. మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచుల స్థానాల్లో బిజెపి పోటీ చేసి గెలిచి బిజెపి సత్తా చాటుతాం... బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మండల శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ప్రబారి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా గారు ముఖ్యఅతిథిగా పాల్గొని రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, గెలిచి బిజెపి సత్త చాటుతామని , అందుకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేసి పార్టీని మండలంలో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా చూడాలని కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు, పార్టీ సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, సీలోజు శ్రీరాములు, పార్టీ జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, కందుల తానేష, పాక పుల్లయ్య, మంద నరసింహ, ఎలిమినేటి వెంకటేశం, బోడిగే ఆనంద్, రేగురీ అమరేందర్, ఆఫ్శెట్టి సంతోష్, డో గి పర్తి సంతోష్, మైసొల్ల రామ నర్సు, మండల నాయకులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, నరేందర్ రెడ్డి, రామచంద్రం, రంజిత్ రెడ్డి, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, పల్లెర్ల నరసింహ, సంక బుడ్డి హరికృష్ణ, గండికోట హరికృష్ణ, పోల్ నాగయ్య, బై రు మల్లేశం, కాలే పరమేష్, సోల్పురం జనార్దన్ రెడ్డి, లక్ష్మయ్య, ఎర్రవోలు జంగయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ, వెళ్లి మళ్ళీ రా, మా ఇంటికి

అక్టోబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట


తెలంగాణలో సంప్రదాయబద్ధంగా పెద్ద పండగ సద్దుల బతుకమ్మ, చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో బుధవారం నాడు సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలు మహిళలు పాటపాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటూ, మహిళలు పట్టుచీరలు కట్టుకొని పుత్తడి బొమ్మల ముస్తాబు అవుతూ సద్దుల బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకుంటారు ఈ వేడుకల్లో భాగంగా మహిళలు చక్కగా తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఊరేగింపుగా బయలుదేరి,

బతుకమ్మ పండుగ విశిష్టతకంగా బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భద్రపమాసం అమావాస్య నుండి ఎనిమిది రోజులపాటు జరుపుకుంటారు తొమ్మిదవ రోజున ఈ సద్దుల బతుకమ్మ పండగ ప్రకృతిని పూజించే పూల పండుగ మరియు ఆడపడుచులకు పూలతో బతుకమ్మ చేసి అలంకారాలతో సద్దుల బతుకమ్మ చేసి గ్రామంలో కాశీర్ వద్ద బతుకమ్మలు పెట్టి ఆటపాటలతో ఆడి బతుకమ్మలను ఊరేగింపుగా బయలుదేరి చెరువు వద్దకు చేరుకొని బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు, ఇది తెలంగాణలో అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ,





## మున్సిపాలిటీ పరిధిలో మహంకాళి దేవాలయంలో దుర్గా భవాని మాత పూజల్లో కాంగ్రెస్ నాయకులు



అక్టోబర్ 01(సీ కే న్యూస్) చేగుంట :తూప్రాన్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాత వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చందాయిపేట సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత దుర్గా భవాని సేవా సమితి అధ్యక్షుడు శాడ కోటేశ్వరరావు, సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దుర్గా భవాని మాత ఆశీస్సులతో బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, గెంటియాల నాగరాజు, పన్నీరు రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాబోయే సర్పంచ్ అక్బర్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ జడ్పిటిసి బరిలో ఎంఐఎం అభ్యర్థి .

అక్టోబర్ 01 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంఐఎం పార్టీ తరఫున అభ్యర్థి బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానం జెనరల్ (మహిళ)కు కేటాయించబడటంతో, ఎంఐఎం పార్టీ పోటీ చేసే అవకాశముందని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు.

ఈ అంశంపై స్పందించిన ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ "ఎంఐఎం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపునందించే స్థానాలను పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్‌లతో చర్చించి, అధికారికంగా ప్రకటిస్తాము" అని తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో దేవిశరనవరాత్రోత్సవాల నిమజ్జనం నిర్వహించుసుకోవాలి



వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్: సాగర్

నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన: ఎస్ ఐ వీరేందర్

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి అక్టోబర్ 01:మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎస్ ఐ వీరేందర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైరా సి ఐ సాగర్ పాల్గొని మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాల ముగింపు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,

డిజెలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిభందనలు ఉల్లంఘించరాదాని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ ఐ వీరేందర్ మాట్లాడుతూ రామక్రిష్ణపురం,అనంతసాగర్, పాతర్లపాడు గ్రామాలు పోలీస్ నిఘాలో ఉన్నాయని అలజడులు సృష్టిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉసికెల గోపులు బోతికాయానికి నివాళులర్పించిన మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈరోజు చింతకాని గ్రామంలో అకాల మరణం చెందిన ఉసికెల గోపులు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మడిపల్లి భాస్కర్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు చింతకాని మాజీ సర్పంచ్ బండి తిరపయ్య తూము తీరపై చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే మజీద్ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం టిడిపి పార్టీ అధ్యక్షులు మల్లెల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఇసుకల సైదులు అలాగే చెన్నకేశవ స్వామి కమిటీ సభ్యులు సూత్రపు రాంబాబు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత యువతి అనుమానాస్పద మృతి

- భార్యాభర్తల మధ్య మనస్పర్థలతోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగుల్వంచ గ్రామానికి చెందిన భవ్య తన అత్తవారింటిలో (గోవిందాపురం ఎల్) నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు సమాచారం. భవ్య కు గత నాలుగు నెలల క్రితం
బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్)
గ్రామానికి చెందిన అడపాల అనిల్ తో వివాహం జరిగింది. అప్పటినుండి భార్యాభర్తల మధ్య వివాదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో మనస్పర్థలకు గురైన భవ్య ఇంట్లో ఎవరూ లేరు సమయంలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు
నోటి వెంట బురుజు రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఒక ప్రైవేట్ హాస్పటల్ కు చికిత్స తరలించగా అప్పటికే ఆ యువతి మృతి చెందినట్లు డాక్టర్లు తెలియజేశారు. భవ్య మృతదేహాన్ని ఖమ్మం హాస్పటల్ నుండి అత్తవారి గ్రామం గోవిందపురం ఎల్ కు తరలించగా సమాచారం తెలుసుకుని ఎస్ఐ వెంకన్న గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు సమాచారం.ం

## మత్కపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన అంబటి వెంకటేశ్వరరావు నీ సన్మానించిన అధికారులు





సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. ఈరోజు నాగులవంచ గ్రామంలోమ త్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ని సన్మానించి అభినందనలు తెలిపినా %ూ= ాజు% వెంకట రెడ్డి , ముదిగుండ %ఱజు% శ్రీనివాసరావు , రిటైర్డ్ %ఱజు% కొటేశ్వరావు బొనకల్ %ూజు% నవీన్ కంట్రాక్టర్ సంక్రాంతి ప్రసాద్ పాల్గున్నారు

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 01,**
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం మరియు సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.
జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 01,**
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం పాల్వంచ మండలం తోగూడెం-2 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పోషణ్ వాటిక (న్యూట్రిషన్ గార్డెన్ ) ఏర్పాటు విషయమై అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి తోడ్పడే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలని, వాటిని సమర్థవంతంగా సంరక్షించడం ద్వారా చిన్నారులు మరియు గర్భిణి, పాలిచ్చే తల్లులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ తల్లి-శిశు ఆరోగ్యంపై విశేషంగా చర్చించారు. ముఖ్యంగా ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం పంపిణీ విధానం పై సమీక్ష జరిపి, తల్లుల నుండి నేరుగా "బాలామృతం" వినియోగం ఎలా జరుగుతోంది? పిల్లలు తీసుకుంటున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్న అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తల్లులు అందిస్తున్న సమాధానాలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి కేంద్రాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి అంగన్వాడి కేంద్రం సమయానికి ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులు ఆహారం తీసుకునేలా పర్యవేక్షించాలి. పోషణ్ వాటికల ద్వారా స్వయం పూర్ణత సాధించడమే లక్ష్యం కావాలి" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, సూపర్వైజర్ అశోక , ఏపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం.





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో
కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం .ఎంతో విజయవంతంగా జరిగినది ఈ కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వర్లు,మద్దినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య,మునుకుంట్ల సుబ్బారావు,ఆలస్యం శ్రీను, సిలువేరి సైదులు,ఇమ్మడి కాశయ్య,సామినేని అప్పారావు, , ఆలస్యం రవి, అనగాని రామారావు ,ఎమ్మడి కాశయ్య ,అమరబోయిన పుల్లయ్య, తాత మోహన్ రావు, తాత వెంకట , వంశీ, మురుకుట్ల లాలు ,గుడ్ల సాయి గణేష్ , కొమ్మినేని వెంకటేశ్వరరావు ,
కందిమల్ల రామారావు ,రామయ్య, కందిమల్ల ఎల్లయ్య,ఇంకా ఎంతోమంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు మరి స్వాములు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసినారు .వారికి దుర్గమ్మ కమిటీ తరఫున ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో చండీ హెూమం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో పదవ రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని గా దర్శనం ఇచ్చారు ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు చండీ హెూమం నిర్వహించారు పూజలు నిర్వహించారు చండీ హెూమం నకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు వేద పండితులు చంద్రశేఖర శాస్త్రి అంఖిత్ శర్మ హెూమం నిర్వహించారు భక్తులకు పూజ జరిపించారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి బీసీలు ధనలక్ష్మి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ లో యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లను పరిశీలించిన నగేష్ షెట్కార్





**అక్టోబర్ 01 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
నారాయణఖేడ్ పట్టణంలోని తహశీల్దార్ మైదానంలో రేపు జరగబోయే దసరా సంబరాల ఏర్పాట్లను షెట్కార్ కుటుంబం ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను నగేష్ కుమార్ షెట్కార్ స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులు, నిర్వాహకులతో సమావేశమై కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు అవసరమైన సూచనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణలు, ప్రత్యేక ఆకర్షణలతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## బోనకల్ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ కు ఫిట్స్



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామ సమీపంలో బోనకల్ నుంచి ఖమ్మం వెళ్తున్న బస్సు డ్రైవర్ కు అనుకోకుండా ఫిట్స్ రావడంతో
బస్సు ను చాకచక్యంగా ఆపిన బస్సు డ్రైవర్..వెంటనే బస్సు కండక్టర్ మరియు ప్రయాణికులు డ్రైవర్ ను హుటా హుటిన 108 లో ఆసుపత్రికి తరలింపు బస్సులో ఉన్న ప్రయాణికుల. క్షేమంగా ఉన్నారు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు

## గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు బోడిగే లింగస్వామి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాల రాజు అక్టోబర్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా కానుక గా నూతన వస్త్రాలు సొంతనిధులతో . .బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగే లింగస్వామి అందజేసినారు. నూతన వస్త్రాలు అందుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది బొడిగె లింగస్వామికి ప్రత్యేక దసరా శుభాకాంక్షలు తెలిపినారు. ఇకార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

**జిజేఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసర కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
వలిగొండ మండల ప్రజలకు సంగం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు .

## మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.



**బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.
వలిగొండ మండల ప్రజలకు సంగం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు. భారతదేశము ప్రపంచంలో ఒక బలమైన దేశంగా మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లెర్లలో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ

- **అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి:దండు నవీన్ ముదిరాజ్**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన మండల నాయకులు , కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దండు నవీన్ ముదిరాజ్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ మహిషాసురవర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దండు నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కేహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు దుర్గామాత వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు నవీన్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు భవాని మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు .

## మండల ప్రజలకు అరూరు గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సివిన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
వలిగొండ మండల ప్రజలకు ఆరూరు గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు. భారతదేశము ప్రపంచంలో ఒక బలమైన దేశంగా మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## మండల ప్రజలకు మొగిలి పాక గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

వలిగొండ మండల ప్రజలకు మొగిలిపాక గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు. .

## మండల ప్రజలకు కంచనపల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

- కాంచనపల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని క%శీ%చనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

వలిగొండ మండల ప్రజలకు కంచనపల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు. .

## మండల ప్రజలకు వర్కుడు పెళ్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

- బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 1.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పర్కట్పల్లి గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

వలిగొండ మండల ప్రజలకు వర్కట్పల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు. దసరా పండుగ తెలంగాణ ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సరదాగా గడుపుకోవాలని. దసరా అంటేనే తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమని దసరా పండుగ వారి జీవన విధానంలో ఒక భాగం అని మాట్లాడినారు. భారతదేశము ప్రపంచంలో ఒక బలమైన దేశంగా మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి....

- మాస్టర్ ట్రైనర్/ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్
- నిబంధనల పట్ల ప్రతి అధికారి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాస్టర్ ట్రైనర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -01:**ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్/ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ అన్నారు.బుధవారం డిపిఆర్సి భవనంలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు, మాస్టర్ ట్రైనర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలో గల విధులు, హక్కుల, నిబంధనల గురించి సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన హ్యాండ్ బుక్ ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ముఖ్యమైన నిబంధనలు మార్క్ చేసి పెట్టుకోవాలని అన్నారు. మనకు కేటాయించిన హ్యాండ్ బుక్ మనకు భగవద్గీత/ఖురాన్/బైబిల్ లాంటిదని, అందులోని నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ గుర్తుల కేటాయింపు ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలి....



**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**20 రోజులలో పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి**
**పెండింగ్ రా రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పెండింగ్ రా రైస్ డెలివరీ పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి గత ఖరీఫ్ సీజన్ పెండింగ్ ఉన్న 11 వేల 500 మెట్రిక్ టన్నులు రా రైస్, బాయిల్డ్ రైస్ 3500 మెట్రిక్ టన్నులు రాబోయే 20 రోజుల పని దినాలలో ఎఫ్.సి.ఐ. కు రైస్ మిల్లర్లు సరఫరా చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు రైస్ సరఫరా చేసేందుకు వీలుగా ఎఫ్.సి.ఐ. అధికారులు గోదాముల్లో స్పేస్ అందుబాటులో పెట్టాలని, గోదాములకు కనీస అప్రోచ్ రోడ్డు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

ఖమ్మం జిల్లా నుంచి గత రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న 42 వేల మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీకు రోజుకు 600 మెట్రిక్ టన్నుల సరఫరా దాటడం లేదని, దీనికి కారణాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. రవాణా చార్జీలకు సంబంధించిన బిల్లులు రైస్ మిల్లర్లు శనివారం నాటికి అందిస్తే ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు.

రైస్ మిల్లర్లు తమ పూర్తి సామర్థ్యం మేరకు మిల్లింగ్ నిర్వహించి నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మిల్లర్ల దగ్గర ఉన్న నాణ్యమైన గన్ని బ్యాగులను తీసుకునేలా చర్యలు చేపడతామని అన్నారు.

పిడిఎస్ బియ్యాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని, ఎవరైనా కొనుగోలు చేసినట్లు తెలిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వడ్ల మిల్లింగ్ సామర్థ్యం, అందులో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయాలని అన్నారు. అక్రమ రేషన్ బియ్యం గుర్తింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కేటాయింపుల కోసం రైస్ మిల్లర్లు తప్పనిసరిగా 10 శాతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలని అన్నారు.

అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకున్న అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎఫ్.సి.ఐ. అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**
దసరా పర్వదినం ధర్మం చెడుపై విజయం సాధించిన శుభసంకేతం. ఈ విజయదశమి సందర్భంగా మీ కుటుంబాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షిస్తున్నాను.
ప్రతీ ఇంటిలో ఆనందం అలముకోవాలని, ప్రతీ మనసులో సంతోషం విరజిమ్మాలని కోరుకుంటున్నాను

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షల

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క %డ% ముల్లు నందిని



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**దసరా పర్వదినం ధర్మం చెడుపై విజయం సాధించిన శుభసంకేతం. ఈ విజయదశమి సందర్భంగా మీ కుటుంబాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షిస్తున్నాను.
ప్రతీ ఇంటిలో ఆనందం అలముకోవాలని, ప్రతీ మనసులో సంతోషం విరజిమ్మాలని కోరుకుంటున్నాం

## సి కే న్యూస్ తరుపున విజయదశమి శుభాకాంక్షలు

**సి కె న్యూస్ :**షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలకు సి కే న్యూస్ తరుపున శుభాకాంక్షలు అలాగే ఆయురారోగ్యాలతో విజయదశమి పండుగ ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు మీ షాద్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ శేఖర్ గౌడ్.




## దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇల్లందు డీఎస్పీ. చంద్రబాను



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) అక్టోబర్ 1,** ఇల్లెందు పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించే దసరా వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సవాల నడుమ ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావివ్వకుండా సహకరించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను కోరారు. బుధవారం ఇల్లెందు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా పండగ సందర్భంగా ఇల్లెందు జే కే సింగరేణి గ్రౌండ్‌లో గురువారం నిర్వహించే జమ్మి వేడుకలకు స్థానిక ప్రజలు సహకరించాలన్నారు. ఇల్లెందు పట్టణంలో ఉత్సవం జరుగు సమయంలో పిల్లలకి ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్డు మీదికి పంపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇల్లెందు పట్టణంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ప్రజలందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ తాటిపాముల సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకాని లో మహా అన్నదానం.

అమ్మవారికి ప్రత్యక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు.



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలోని హై స్కూల్ వద్ద బుధవారం నాడు దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా దుర్గా భవాని కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్ బాబు,చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ రాంబాబు,గ్ఆకుల చంద్రయ్య,కిలారు బాబు రావు,దేశబోయిన బాబు,ఆడెపు శ్యామ్,కోల నాగేశ్వర్రావు,జలగనబోయిన కృష్ణ,బండి వెంకటేశ్వర్లు,షంషుద్దీన్,రహ్మతుల్లా,తేనె శ్రీను,దొప్ప నాగేశ్వర్రావు మరియు దుర్గా భవాని కమిటీ సభ్యులు,మనోహర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ బార్ కౌన్సిల్ నిర్ణయం హర్షణీయం

- ప్రతిపాదనలు అమల్లోకి తీసుకు రావాలి
- ఏజిపి భాస్కర్ రెడ్డి



**సి కే న్యూస్ :** దేశంలో ఏ రాష్ట్రంలో కూడా న్యాయవాదుల సంక్షేమం కోసం తీసుకోని నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఏజిపి భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఏపీ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు సంబంధించి వైద్యానికి ఆర్థిక సహాయం మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం పెంచడం అభినందనీయం అన్నారు. అయితే తీసుకున్న నిర్ణయాలు అమల్లోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న న్యాయవాదులు 85 మందికి రూ. 74.20 లక్షలు, విశ్రాంత న్యాయవాదులకు రూ. 3 లక్షలు చొప్పున 9 లక్షలు, మరణించిన 52 న్యాయవాదుల కుటుంబాలకు రూ. 2.86 కోట్లు ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకనాథ్ రెడ్డి నేతృత్వంలో క్లర్క్ లకు కూడా ఎన్నో ప్రయోజనాలు కల్పించి వారికి భరోసా ఇచ్చారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ మొత్తాన్నీ రూ. 9 లక్షలకు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భారత దేశంలో ఉన్న ఏ బార్ కౌన్సిల్ కూడా ఈ స్థాయిలో న్యాయవాదులు, క్లర్క్ ల సంక్షేమం కోసం చర్యలు తీసుకోలేదని ఏపీ లో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులు బాగుంటేనే... సమాజం బాగుంటుంది

- జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ
- బి తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీలత



**సి కే న్యూస్ :**పారిశుద్ధ కార్మికులు బాగుంటేనే సమాజం బాగుంటుందని రాష్ట్ర తొగుట వీర క్షత్రియ సంఘం మహిళా అధ్యక్షురాలు సురువు శ్రీలత పేర్కొన్నారు. బుధవారం ఆమె జన్మదినం సందర్భంగా స్థానిక ముదిరెడ్డిపల్లి లోని పనిచేస్తున్న 15 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సెమీ పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు బాగుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తన జన్మదినం సందర్భంగా వినూత్న రీతిలో సేవా కార్యక్రమం చేపట్టడం పై పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా పారిశుద్ధ కార్మికులందరికీ ఆమె దసరా శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తొగట వీర కులస్తులందరూ ఆమె నివాసం వద్దకు చేరుకుని కేక్ కట్ చేసి పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, శ్రీ వర్ధన్, అదేవిధంగా భాస్కర్ ,నగేష్, మహేష్, రమణ, శంకర్ , నరసింహారెడ్డి ముదిరెడ్డిపల్లి వాసులు పాల్గొన్నారు .

# కూటమి దౌర్జన్యాలకు డిజిటల్ బుక్ సమాధానం చెబుతుంది

- కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి
- వైసీపీ సమన్వయకర్త దీపికా

**సి కే న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన చేస్తూ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తు వేధించే కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులో డిజిటల్ బుక్ సమాధానం చెబుతుందని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద డిజిటల్ బుక్ ను పార్టీ నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడైనా అన్యాయాలు జరిగిన లేక దాడులు చేసిన నేరుగా డిజిటల్ బుక్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. టీడీపీ నాయకుల మెప్పుకోసం అధికారులు ఎవరైనా తమ కార్యకర్తలు లేదా ప్రజలను వేధిస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అన్సర్, సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, రామకృష్ణ రెడ్డి, రోషన్ అలీ, వాల్మీకి లోకేష్ ,కట్ల బాషా తదితరులు పాల్గొన్నారు.

# రెండవ వార్డ్ ఆఫీసర్స్ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- చివరి రోజు బతుకమ్మ ఆడి పాడిన మహిళలు చిన్నారులు
- తొమ్మిది రోజులుగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించిన చెట్ల నర్సింలు ముదిరాజ్
- ఐదు సంవత్సరాలుగా ఘనంగా బతుకమ్మ సంబరాల నిర్వహణ
- చివరి రోజు బతుకమ్మ సంబరాల్లో బహుమతులతో అదరగొట్టిన మాజీ కౌన్సిలర్ చెట్ల పావని
- దాదాపు 400 మందికి అట్టహాసంగా బహుమతుల పంపిణీ
- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నర్సింలు ముదిరాజ్



**సి కే న్యూస్ షాద్ నగర్:అక్టోబర్ 1:**షాద్ నగర్, పట్టణంలోని రెండవ వార్డు ఆఫీసర్ కాలని,భాగ్యనగర్ కాలనీ,రాఘవేంద్ర కాలనీ, నోబుల్ పార్క్ కాలనీ ఆడబిడ్డల ఆత్మీయ పూల పండుగ బతుకమ్మ గా పిలువబడే బతుకమ్మ వేడుకలు బుదవారం చివరి రోజున ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా మహిళలు తీరొక్క పూల తో ఉదయమే బతుకమ్మలను పేర్చుకోని సాయంకాలం ఆడబిడ్డలంతా పాటలు పాడుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ బతుకమ్మ సంబరాల్లో భాగంగా షాద్ నగర్ పట్టణం లోని ఆఫీసర్స్ కాలనిలొ బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలకు డీజే ఆటపాటలతో మహిళలు చిన్నారులు దరువులకు చెందులు వేశారు. ఈ బతుకమ్మ సంబరాలను తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుపుకోవడం ఆనవాయితీ పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం బతుకమ్మ పండుగను ఆది దేవతగా పూజిస్తూ పూలనే దేవతగా కొలిచే సాంప్రదాయం మనది అలాంటి ఈ బతుకమ్మ సంబరాల్లో చిన్న, పెద్ద ఊరు, వాడ పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగ వస్తున్న ఆచారం ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉత్సాహంగా పాల్గొంటారు పగలంతా పూలను సేకరించి తీరొక్క పూలతో ఓపికగా బతుకమ్మను పేర్చి సాయంత్రం కాగానే మహిళలంతా ఒక దగ్గరికి చేరి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమం ఆద్యాంతం చూడముచ్చటగా ఉంటుంది. ఈరోజు జరిగిన బతుకమ్మ సంబరాల్లో రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు ముదిరాజ్ మహిళలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని కాలనీవాసులతో ఆడి పాడారు. బతుకమ్మ సంబరాల్లో చివరి రోజైన దుర్గాష్టమి సందర్భంగా తొమ్మిది రోజులు ఆడి పాడిన దాదాపు 400 మంది మహిళలకు భారీగా బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ బహుమతుల ప్రధానోత్సవం అద్యంతం సరదా సరదాగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చెట్ల శివయ్య,చెట్ల సత్తయ్య,వెంపటి పాండు సార్,కాచన్న టీచర్, వెంపటి నాగేశ్వర్ టీచర్,ఈశ్వర్ ముదిరాజ్,చెట్ల కృష్ణ,ఆర్ వి రెడ్డి, చెట్ల శంకర్,నరేందర్ రెడ్డి,బైరమొని మహేష్, చెట్ల వెంకటేష్, జుట్టు నరసింహులు,గుడ్డ యాదవ్,సల్ల మహేష్,భూపాల్ రెడ్డి,సీకే న్యూస్ శేఖర్,జుట్టు రాజు,బాలు ముదిరాజ్, రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో శ్రీను ముదిరాజ్, బండి శ్రీనాథ్, నేల శ్రీనివాస్, బెల్గాం శీను, శ్రీనివాస్ చారి, విశ్వనాథ్, దినేష్ చందర్ యాదవ్, నరేందర్ రెడ్డి, వినోద్ శర్మ, అశుతోష్ యాదవ్, రామ్మోహన్ పంతులు, నాని, సత్యనారాయణ ముదిరాజ్, రాజేష్, మంగలి అశోక్,మరియు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ బాబా వాట్సాప్ చాట్ లో షాకింగ్ విషయాలు..




**దుబాయ్ షేక్ కు ఆ అవసరాలు తీర్చాలంటూ**

**న్యూ ఢిల్లీ: సి కే న్యూస్ :** బాబా చైతన్యానంద సరస్వతి కేసులో షాకింగ్ వాస్తవాలు వెలుగు లోకి వస్తున్నాయి. విద్యార్థినులను లైంగికంగా వేధించిన సదరు బాబాను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో అతడి ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఢిల్లీ బాబా చైతన్యానంద సరస్వతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఢిల్లీ వసంత్ కుంజ్‌లో ఉన్న శారదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ విద్యార్థినులను వేధించిన ఆరోపణల పై చైతన్యానందను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణలో భాగంగా చైతన్యానంద వాట్సాప్ చాటింగ్‌ను పరిశీలించగా దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగు లోకి వచ్చాయి. దుబాయ్ షేక్ శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనం లోని విద్యాసంస్థకు చెందిన విద్యార్థినితో చైతన్యానంద మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. అందులో పలువురు యువతుల ఫొటోలతో పాటూ సిబ్బంది, విద్యార్థినులతో జరిపిన వాట్సాప్ చాట్ బయటపడింది. ఆ చాటింగ్‌లో చైతన్యానంద సరస్వతి, దుబాయ్ షేక్ కు శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనం లోని విద్యాసంస్థకు చెందిన విద్యార్థినితో మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. అందులో చాటింగ్ ఈ విధంగా ఉంది. బాబా: తనకు పార్టనర్ కావాలని దుబాయ్ షేక్ ఒకరు అడుగుతున్నారు. అందుకు అనువుగా ఎవరైనా మంచిగా ఉన్నారా?

విద్యార్థిని: 'కోయీ నహీ హై' (ఎవరూ లేరు)

బాబా: 'ఎందుకని?'

విద్యార్థిని: 'నాకు తెలియదు'

బాబా: 'నీ క్లాస్‌మేట్ ఎవరైనా? జూనియర్?'

బాబా: 'బేబీ' (రాత్రి 7:49)

'బేబీ నువ్వు ఎక్కడున్నావు?' (రాత్రి 11:59)

'గుడ్ మార్నింగ్ బేబీ' (రాత్రి 12:40)

'నా మీద నీకు ఎందుకు కోపం?'

'గుడ్ ఈవెనింగ్.. నాకు అత్యంత ప్రియమైన బేబీ డాటర్ డాల్'

విద్యార్థిని: 'ఇది మధ్యాహ్నం సార్, హ్యాపీ గుడ్ ఆఫ్టర్ నూన్.. మీరు ఏదైనా తిన్నారా సార్?'

బాబా: 'డిస్కో డ్యాన్స్ చేస్తున్నాను' నాతో జాయిన్ అవుతావా?

ఇలా చైతన్యానంద బాబా.. సదరు విద్యార్థినితో వాట్సాప్ చాటింగ్ కొనసాగించాడు. దీంతో పాటూ చాలా మంది విద్యార్థినులతో అసభ్యకరంగా 'బేబీ', 'ఐ లవ్ యు', 'ఐ ఆడోర్ యు' వంటి పదాలతో కూడా చాటింగ్ కొనసాగించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సదరు బాబా మొత్తం 17 మంది విద్యార్థులను వేధించాడని ఆరోపణలు వచ్చాయి. పోలీసుల నుంచి రెండు నెలలుగా తప్పించుకుని తిరుగుతున్న బాబాను.. ఆదివారం తెల్లవారుజామున ఆగ్రాలోని తాజ్ గంజ్ ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేశారు. ఇతడితో పాటూ ఇద్దరు మహిళా సహచరులనూ అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు. తనను ఎవరూ గుర్తించకుండా సదరు బాబా ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది.

# ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం







- సీఎం చంద్రబాబు తోనే ఉద్యోగుల సంక్షేమం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సి కే న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాము కూడా ఏటా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డీఎస్సీ అంటేనే టీడీపీ అని, టీడీపీ అంటేనే డీఎస్సీ అని వెల్లడించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ జగన్ నిరుద్యోగయువతను అయిదేళ్ల పాటు దగా చేశారని మండిపడ్డారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల మెగా డీఎస్సీలో పెనుకొండ నియోజక వర్గం నుంచి టీచర్ పోస్టులు సాధించిన 70 మంది అభ్యర్థులకు మంత్రి సవిత బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే ఉద్యోగుల సంక్షేమం సాధ్యం అవుతుందని తెలిపారు . 2025 మెగా డీఎస్సీలో టీచర్ పోస్టులు సాధించిన 15,941 మంది అభ్యర్థులకు ఇటీవల సీఎం చంద్రబాబు నియామక పత్రాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టినప్పుడు తన తొలి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై పెట్టిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కేవలం 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ దేనన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి వైసీపీ నాయకులు 105కు పైగా కోర్టుల్లో కేసులు వేశారన్నారు. వాటన్నింటినీ అధిగమించి డీఎస్సీ నిర్వహించిన ఘనత లోకేశ్ దేన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో 15 ఏళ్లలో 14 సార్లు డీఎస్సీని నిర్వహించి, 1,96,619 టీచర్ ఉద్యోగాలిచ్చారన్నారు. అందుకే డీఎస్సీ అంటేనే టీడీపీ... టీడీపీ అంటేనే డీఎస్సీ అని అన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ కోసం బీసీ అభ్యర్థులకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఆరు వేల మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. వారిలో 270 మంది టీచర్ ఉద్యోగాలు సాధించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

**ఇకపై ఏటా డీఎస్సీ నోటిఫికేషన్**

ఇకపై ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఏటా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అత్యధిక బీసీ అభ్యర్థులు టీచర్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**నిరుద్యోగులకు జగన్ దగా...**

మెగా డీఎస్సీ నిర్వహించడం ద్వారా బాబుతోనే జాబు అనే నిరుద్యోగుల భావనను నిజం చేశామని మంత్రి సవిత వెల్లడించారు. నిరుద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ జగన్ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేశాడన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అనడంతో నిజమేనని నమ్మిన నిరుద్యోగ యువకులు కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లించి శిక్షణ పొందారన్నారు. అయిదేళ్లలో ఏనాడూ డీఎస్సీగాని, ఇతర పోటీ పరీక్షలుగాని నిర్వహించకుండా నిరుద్యోగులను జగన్ తీవ్ర నిరాశకు గురిచేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమణ, గోరంట్ల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# వైకల్యం 'ఆట'కట్టు

పిల్లలు ఎదగటం, నేర్చుకోవటంలో ఆటలు కీలక పాత్ర పోషిస్తాయి. దివ్యాంగ పిల్లలకైతే మరింత మేలు చేస్తాయి. నైపుణ్యాలు అబ్బటానికి, సామర్థ్యాలు పెంపొందటానికి స్నేహం, క్రీడలు తోడ్పడతాయి. శారీరకంగా బలంగా ఉండటానికే కాకుండా నలుగురితో కలివిడిగా ఉండటం, అభిప్రాయాలను పంచుకోవటం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం వంటి సామాజిక, మానసిక ప్రయోజనాలూ చేకూరుతాయి.

సామాజిక-భావోద్వేగ నైపుణ్యాలు

ఇతర పిల్లలతో ఆడుకుంటున్నప్పుడు స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. ఇచ్చి పుచ్చుకోవటం అలవడుతుంది. సహనం, సమస్యలను పరిష్కరించటం వంటివీ అబ్బుతాయి. ఒకవేళ పిల్లలు భావోద్వేగాలను అర్థం చేసుకోవటం, అదుపులో పెట్టుకోవటంలో ఇబ్బంది పడుతుంటే మానసిక నిపుణులను సంప్రదించి, సలహా తీసుకోవటం మంచిది.

## భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు

నలుగురితో కలిసి ఆడుకుంటున్నప్పుడు మాట్లాడటం, వినటం, భావాలను వ్యక్తీకరించటంలో కొత్త తీరులను నేర్చుకుంటారు. ఉదాహరణకు- ఇతర పిల్లలు ఎలాంటి పదాలను వాడుతున్నారు? తాము చెప్పాలనుకునే విషయాన్ని సైగలతో ఎలా సూచిస్తున్నారు? అనేవి గ్రహిస్తారు. వీటిని ఉపయోగించటానికీ ప్రయత్నిస్తారు. దివ్యాంగ పిల్లలు ఎలా అభిప్రాయాలను వెల్లడిస్తున్నారో ఇతర పిల్లలూ తెలుసుకుంటారు. దీంతో పరస్పర భావ వ్యక్తీకరణ మెరుగవుతుంది. భావోద్వేగాల మీద పట్టు, ప్రవర్తన మార్చుకోవటం వంటి లాభాలూ చేకూరుతాయి.

దివ్యాంగ పిల్లలు తమ భావాలను మాటలతో చెప్పటానికి ఇబ్బంది పడుతుంటే స్పీచ్ థెరపిస్టు సాయం తీసుకోవచ్చు.

## శారీరక నైపుణ్యాలు

పరుగెత్తటం, గెంతటం, బంతి విసరటం, నృత్యం చేయటం, మెట్లు ఎక్కటం వంటివి వినోదాన్ని కలిగించటమే కాదు.. ఇతరులతో స్నేహం, అనుబంధాలకూ బీజం వేస్తాయి. ఇలాంటి శ్రమతో కూడిన ఆటలతో శారీరక సామర్థ్యం, కదలికలూ మెరుగవుతాయి. ఆత్మ విశ్వాసం ఇనుమడిస్తుంది. తనకు నలుగురు దన్నుగా ఉన్నారని, తనకు విలువ ఇస్తున్నారనే భావన కలుగుతుంది.

శారీరక వైకల్యంతో ఆటల్లో చురుకుగా పాల్గొనలేకపోతున్నట్టయితే ఫిజియో థెరపిస్ట్ లేదా ఆక్యుపేషనల్ థెరపిస్టును సంప్రదించాలి. ఎలా కదలాలో, నలుగురితో కలిసి ఎలా ఆడాలో నేర్పిస్తారు.

## ప్రోత్సాహం అవసరం

ఆటలాడే విధానం, ఇతరులతో కలిసి సాగటం పిల్లలంతా నేర్చుకోవాల్సిందే. దివ్యాంగ పిల్లలకు ఇది కాస్త కష్టంగా ఉండొచ్చు. అలాగని అశ్రద్ధ చేయొద్దు. వారికి కొంత దన్నుగా నిలిస్తే త్వరగానే నేర్చుకుంటారు.

## ఆటబొమ్మలు, ఆటల ఎంపిక

దివ్యాంగ పిల్లల సామర్థ్యాలు మిగతా వారి కన్నా భిన్నంగా ఉండొచ్చు. అందువల్ల వారికి ఇష్టమైన, అనుగుణమైన ఆటబొమ్మలు కొనివ్వటం, ఆటలను ఎంపిక చేయటం మంచిది. దీంతో వారికి ఆత్మ విశ్వాసం కలుగుతుంది. అప్పుడు ఇతరులతో ధైర్యంగా ఆడటానికి వీలవుతుంది.

## ప్రత్యేక చోటు

ఆడుకోవటానికి ఇతర పిల్లలను ఇంటికి ఆహ్వానిస్తుంటే ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి. ఫర్నిచర్ ఎక్కువగా లేని, విశాలమైన చోటైతే ఇంకా మంచిది. ఎక్కువ మంది, వివిధ రకాల ఆటలాడుకోవటానికి వీలుంటుంది.

## అవసరమైనప్పుడు సాయం

కొన్ని విపత్కర సమయాల్లో దివ్యాంగ పిల్లలకు సాయం చేయాల్సిన పరిస్థితి తలెత్తొచ్చు. ఉదాహరణకు ఏదైనా మాట తట్టనప్పుడు పక్క నుంచి ఊతమివ్వచ్చు. ఇది భావోద్వేగాలను అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఆటలాడేటప్పుడు సాయపడటానికి కొన్ని ప్రశ్నలు, వాక్యాలనూ పిల్లలకు నేర్పించొచ్చు. 'నేనూ ఆ బొమ్మతో ఆడాలని అనుకుంటున్నాను.. ఇద్దరమూ కలిసి ప్రయత్నిద్దామా? లేదా నువ్వు అలా చేయటం నాకు నచ్చటం లేదు'.. ఇలాంటి మాటలను నేర్పిస్తే తమ అవసరాలను తోటి పిల్లలకు తేలికగా తెలియజేయటానికి వీలవుతుంది.

## పెద్ద, చిన్న పిల్లలతో కలిపి

తమ కన్నా పెద్ద, చిన్న పిల్లలతో కలిసి ఆడుకోవటం బాలలకు చాలా సరదాగా ఉంటుంది. ఇది దివ్యాంగ పిల్లలకు మరింత ఎక్కువగా మేలు చేస్తుంది. వేర్వేరు రకాల ఆటలను ఆస్వాదిస్తూ ఆడతారు. సహనం, ఓపిక అలవరచుకుంటారు. వైవిధ్యాన్ని అర్థం చేసుకోవటం, అంగీకరించటం అబ్బుతుంది.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**

**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

## ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

## టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



# పూరి సర్ కల ఫలించేది ఎప్పుడు?

సినిమాలు తీసినా తీయకపోయినా, సక్సెస్ ఫెయిల్యూర్ సంగతి ఎలా ఉన్నా.. ఇండస్ట్రీలో పూరి జగన్నాథ్ గురించి చర్చ జరుగుతూనే ఉంటుంది. తన సుదీర్ఘ కెరీర్ లో ట్యాలెంటెడ్ కమర్షియల్ డైరెక్టర్ పూరి పరిశ్రమలోని అందరు అగ్ర హీరోలతో పని చేసారు.. ఒక్క మెగాస్టార్ చిరంజీవితో తప్ప. మెగా హీరోల్లో పవన్ కల్యాణ్, రామ్ చరణ్, అల్లు అర్జున్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో సినిమాలు తీసాడు పూరి. కానీ చిరంజీవితో సినిమా తీయలేకపోయాడు. పలుమార్లు చిరుతో సినిమా తీయాలని ప్రయత్నించినా కానీ విఫలమయ్యాడు. అప్పట్లో చిరంజీవి రాజకీయాలు విరమించి ఖైదీ నంబర్ 150 చిత్రంతో పరిశ్రమలో రీఎంట్రీ ఇచ్చినప్పుడు -ఆటో జానీ - కథను వినిపించాడు పూరి. కానీ స్క్రిప్టు సంపూర్ణంగా లేకపోవడంతో చిరు ఓకే చెప్పలేదు. ఆ ప్రాజెక్ట్ ఆగిపోయినా ఎలాగైనా చిరును ఒక సినిమాకి కమిట్ చేయించాలని పూరి చేయని ప్రయత్నం లేదు. అయినా కుదరలేదు...



అయితే చిరంజీవితో సినిమా తీయాలి! అనుకోవడానికి కారణం... పూరి కూడా అందరిలాగే మెగాస్టార్ కి వీరాభిమాని. తన స్కూల్ డేస్ లో చిరంజీవి ఫోటోగ్రాఫ్ ని ఆర్ట్ వేసాడు పూరి. నాటి ఫోటోగ్రాఫ్ ఇప్పటికీ పూరి వద్ద పదిలంగానే ఉంది. పాత డైరీని తిరగేసినప్పుడు చిరంజీవి ఫోటో గీసినది బయటపడిం దట. దానిని సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసి పూరి తన ఫేవరెట్ హీరో చిరంజీవి గురించి ఎమోషనల్ గా స్పందించారు. -ఖైది- విడుదలైనప్పుడు థియేటర్ కి వెళ్లి అక్కడ లాంజ్ లోని డిస్ ప్లే గ్లాసెస్‌లో చిరంజీవి డ్రాయింగ్ ఫోటోని ఉంచారట. 60/40 ఫోటోగ్రాఫ్ ని ఇప్పటికీ పదిలంగా దాచి ఉంచిన పూరి దానిని ఇన్ స్టాలో ప్రదర్శనకు పెట్టారు. ఆ రోజు థియేటర్ లోని గ్లాసెస్ లో ఈ ఫోటోని ఉంచిన ఆ అభిమాని పేరు పూరి జగన్నాథ్ అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

అదే సమయంలో చిరంజీవి- పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇటీవలే -మన శంకర వరప్రసాద్ గారు- సెట్స్ లో పూరి నేరుగా చిరును కలిసి ఆశీర్వాదం అందుకున్నారు గనుక ఇకపై అయినా ప్రాజెక్ట్ వర్కవుట్ అవుతుందనే భావిద్దాం.



# అరడజను సీక్వెల్స్‌లో జాతీయ ఉత్తమ నటి



ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా అరడజను సీక్వెల్స్ లో నటిస్తోంది జాతీయ ఉత్తమ నటి టబు. టబుకు మొదటిసారి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందించిన చాందిని బార్ సీక్వెల్ ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో వేశ్య పాత్రలో టబు నటనకు విమర్శకుల ప్రశంసలు కురిసాయి. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం డీసెంట్ విజయం సాధించింది చాందినీ బార్ నిర్మాత సందీప్ సింగ్ టబు ప్రధాన పాత్రలో సీక్వెల్ ను ప్రకటించారు. ఈ చిత్రం షూటింగ్ 2025లో ప్రారంభమవుతుంది. టబు చిలిపి అమ్మాయిగా చెలరేగి నటించిన - క్రూ - చిత్రాన్ని ఎవరూ అంత తేలిగ్గా మర్చిపోలేరు. 2025లో విడుదలైన క్రూ చిత్రం విజయం తర్వాత నిర్మాతలు ఇప్పుడు సీక్వెల్ పై సీరియస్ గా ఆలోచిస్తున్నారని సమాచారం. టబు, కరీనా కపూర్ ఖాన్, కృతి సనన్ మరోసారి కలిసి కనిపిస్తారని చెబుతున్నారు. అజయ్ దేవగన్- రకుల్- టబు ప్రధాన పాత్రల్లో నటించిన దేదే ప్యార్ దే ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. దే దే ప్యార్ దే 2 చిత్రంలో అజయ్ దేవ్‌గన్‌తో కలిసి టబు కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమాని నవంబర్ 14న విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

దేవగన్ నటించిన - బోలా - ఆశించినంత విజయం సాధించకపోయినా, ఇందులో టబు పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. తాజా కథనాల ప్రకారం - భోలా 2 - ను నిర్మించాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. టబు కూడా ప్రధాన పాత్రలో నటిస్తుందని తెలిసింది. మలయాళ బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ దృశ్యంలో మూడో భాగాన్ని అజయ్ దేవగన్ హిందీలో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. దృశ్యం మొదటి, రెండవ భాగాలలో అజయ్ దేవగన్ - టబు నటనకు మంచి గుర్తింపు దక్కింది. వీలైనంత త్వరగా మూడవ భాగాన్ని రూపొందించడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా- టబు- రాధిక ఆప్టే ప్రధాన పాత్రల్లో నటించిన - అంధాధున్ - బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా సీక్వెల్ ని తెరకెక్కించేందుకు మేకర్స్ సన్నాహకాల్లో ఉన్నారు. రెండవ భాగం కోసం స్క్రిప్ట్ పై మేకర్స్ పని ప్రారంభించారు. ఇందులో కూడా టబు సహా ఇతరులు తిరిగి తమ పాత్రలలో నటించనున్నారు. మరోవైపు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో పూరి జగన్నాథ్ తెరకెక్కిస్తున్న చిత్రంలోను టబు కీలక పాత్రను పోషిస్తోంది. ఒకేసారి ఆరు క్రేజీ సీక్వెల్స్ లో నటిస్తూ టబు తన కెరీర్ బెస్ట్ ఫేజ్ లో ఉందిప్పుడు.